**ఆఫీసరు తిడుతున్నాడు "లంజకొడకా! అబద్ధమాడేవా లేదా!" అని ప్రశ్నిస్తూ.**

తల వంచి చేతులు కట్టుకు నిల్చున్నాడు 'మచ్చులు'. తను అబద్ధమాడేడా? బజారు చివరవరకూ వెళ్ళాడు. పెద్ద చుట్టలు దొరకలేదు. చిన్న చుట్టలు తెచ్చాడు. ఆఫీసరు చుట్ట నోట్లో లేందే అరక్షణం నిల్వలేడని తెలిసి-అప్పుడే అతను తనవైపు కనులెఱ్ఱచేసి చూసి ఈ "చుట్టలా తెచ్చావ్. ఇచ్చెయ్" అన్నాడు. ఇచ్చేసి తిరిగి డబ్బులు తెచ్చి అతనికిచ్చేసి ఆఫీసు కెళ్ళిపోయాడు నైట్‌డ్యూటీ కనుక. తర్వాత ఏం జరిగిందో తనకు తెలియదు.

ఏం మాట్లాడవేం? అని మరి నాలుగు తిటి. నువ్వు అబద్ధమాడటం ఇది ఎన్నో సారి? అని గద్దించి ఉరిమి చూశాడు ఆఫీసరు.

గాబరాపడిపోయాడు. "బజారు చివర వరకూ వెళ్ళానండి." ఇంకా ఏమో చెప్ప బోయిన 'మచ్చులు' "షటప్" ఆఫీసరు ఆ గది గోడలు దద్దరిల్లేలా అరిచే సరికి ఆగిపోయాడు. అతని కనుల్లో నీరు తిరిగింది.

"నువ్వు అబద్ధమాడటం ఇది ఎన్నో సారి?" మళ్ళీ ఆఫీసరు ప్రశ్న.

మూడవసారి.... నోటికొచ్చిన మాట అనేశాడు 'మచ్చులు'.

అదిగో చూడండి. అని ఎదరి కుర్చీల్లో కూర్చున్న ఆఫీసు స్టాఫ్ ఇద్దరివైపూ చూసి విషం నవ్వు నవ్వాడు ఆఫీసరు. అతను జన్మ ఎత్తి అస్సలు అబద్ధమాడని సత్యసంతుడిలా.

మొదటి తప్పేమిటి? మళ్ళీ ప్రశ్న.

గుండెల్లో మండుతున్నా తను నౌకరు. అతను ఆఫీసరూ కనుక చల్లార్చుకొన్నాడు 'మచ్చులు. చెప్పాడు-పకోడీలు తెమ్మంటే మిక్చెరు తెచ్చాను.



శ్రీమతి కావిలిపాటి విజయలక్ష్మి

"వెధవ పొగరు రాస్కెల్. లంజకొడుకు ఇవ్వాళ పకోడీలు తెమ్మన్నానండీ. ఈ ముందర జంగిడి కొట్లో మిక్చరు తెచ్చి పకోడీలు లేవన్నాడు. మరి నాలుగు అడుగులు వేసి సింగు కొట్టుకు వెళ్ళటానికి బద్ధకం...." నేరం వివరించాడు ఆఫీసరు ఎదురుకూర్చున్న వాళ్ళకు.

"రెండు చెప్పు" అన్నాడు.

రెండవ తప్పేమిటో వెంటనే జ్ఞాపకం రాలేదు మచ్చులుకి. మచ్చులు జ్ఞాపకం తెచ్చుకు చెప్పే లోపల ఆఫీసరే చెప్పాడు. మీ ఇంటికి వెళ్ళి 'పులుసు కూర తెమ్మని వీడికి చెప్పి వెళ్ళానండీ; అది మానేసి బండెడు పులుసు. బంగాళా కూర తయారు చేసి, రోజూ అడిగితే ఏం బాగుంటుంది; సార్.... అంటాడు వెధవ అని "వెళ్ళు లోపల పని చూసుకో" అని కసిరి "సస్పెన్షన్‌లో పెట్టిస్తాను జాగ్రత్త" హెచ్చరించాడు ఆఫీసరు మచ్చుల్ని.

తల వంచుకు లోపలికి వెళ్ళిపోయాడు మచ్చులు.

ఆఫీసరు ఫేమిలీ తెచ్చుకోలేదు. అతనికి ఒక్కడు ఉండటమే అలవాటు. పెళ్ళాం పిల్లలు దగ్గర తెచ్చి పెట్టుకోవటమంటే ఎలర్జీ. జీతం అందగానే కొంత డబ్బు ఇంటికి పంపిస్తాడు. పని పదిహేను జూలకొకసారి ఇంటికి వెళ్ళి పెద్ద మనిషిలా భార్యా పిల్లల్ని పలకరించి వస్తాడు. తల నెరవటం వలన వయసు మళ్ళిన వాడిలా కనిపిస్తాడు. అందరూ అతన్ని బాబయ్యగారూ; అని. పిల్లలయితే తాత గారూ అని పిలుస్తారు. మచ్చులు చేసిన కూర, పులుసు అతనికి నచ్చవు. రోజుకో ఇంటికివెళ్ళి ఏదన్నా అడిగి తెమ్మంటాడు మచ్చుల్ని. మచ్చులుకి ఆ యాచన గిట్టడం లేదు. పదకొండు పన్నెండు గంటలవేళ, గిన్నె తీసుకు వెళ్ళి అమ్మా మా ఆఫీసరుగారికి కూర ఇవ్వండి అని అడగటం. అయినా ఏం చేస్తాడు? ఆఫీసరు ఆజ్ఞ పాలించక తప్పదు. ఓ ఇల్లాలు పోస్తే పాపం భార్య, పిల్లలు లేరు అని ఉదారంగా కూరో, పులుసో ఇస్తుంది. ఇంకో ఆమె ముఖం చిట్లించుకుంటుంది. ఇవ్వాళ కూర ఏమీ చెయ్యలేదయ్యా; అంటుంది మరొకామె నువ్వు వండుతూ ఉండవోయ్ కూరలు ప్రతిరోజు ఎవరిస్తారు? అడిగేసింది ఖచితంగా ఆమె అలా అందని ఆఫీసరుతో చెప్పటానికి ధైర్యం చాలదు మచ్చులుకి. మచ్చులు అస్సలు పేరు సత్యలింగం. ఈ ప్రాంతాల్లో చాలా మంది సత్యలింగేశ్వరుడి పేరు పిల్లలకు పెట్టుకుంటారు.




వచ్చిన కొత్తల్లో తనపట్ల అభిమానంగా ఉండే ఆఫీసరు ఎందుకిలా తన తప్పులెంచి

# సేవకుడు

కావిలిపాటి విజయలక్ష్మి




తిడుతున్నాడో 'మచ్చులు' గ్రహించలేదు గ్రహించలేదు కూడా అతనికివరకే ఆఫీసరు చేత ఇన్ని తిట్లు తిన్నట్లు జ్ఞాపకంలేదు. తన తల్లి తనను ముద్దుగా 'మచ్చులూ' అని పిలుస్తుంది అందరూ అదే పేరుతో పిలుస్తారు. ఆఫీసరు కొద్దిరోజులుగా అప్పలు తనను పిలవటం పని చెప్పటం మానేశాడు తనతో కూడా ఆ ఇంట్లో ఉండే నౌకరును ఆప్యాయంగా పిలుస్తున్నాడు. తనకేవన్నా పనిచెప్పటం వంక పెట్టి తిట్ట డానికే అతనికేపని చెయ్యటానికీ బుద్ధి పనిచెయ్యటంలేదు పెరట్లో దానిమ్మ చెట్టు క్రింద చతికిలబడి కూర్చున్నాడు.

మొదటి తప్పు-అవ్వాళ ఆఫీసరు బాగా తాగి రాత్రి పదిగంటల వేళ. భోజనం ముందు ఊరుకోకుండా అతన్ని పకోడీలు తెమ్మన్నాడు. సరే అని వెళ్ళి మూడు బాలుగు కొట్లు మూసేసి ఉండటం చూసి తెరచివున్న ఓ చిన్న దుకాణంలో పకోడీలు ఇవ్వమని అడిగాడు, మచ్చులు రూపాయి సాయితం ఇవ్వబోతూ.

"పకోడీలు లేవు. మిక్చరు పట్లుకువెళ్ళు అన్నీ కొట్టేశాయి" అన్నాడు దుకాణం వాడు.

"సరే ఇవ్వు" అని నిర్ణయించి తెచ్చేశాడు అలా అదివరలో ఏదో ఒకటి అతను బజారునుంచి తేవటం ఆఫీసరు అతను అడిగిన పకోడీలో, బూందీలో దొరకలేదని



## ముష్కరుడు

ఒచ్చాడొచ్చాడు పుష్కరుడు
తుందితుడ్ని తలగన్ని
3½ కోట్ల పాప తీర్థాలకు
యువరాజులై రోజుకొక
లక్షన్నర ముష్కరులొస్తున్నారు
జలమయ మూర్తమైన
కృష్ణ కబరీ భరాల్లోకి
పేనులా నల్లుల్లా
ఒకటే కాకి గోలగా
ప్రేతత్వ విముక్తికి
స్నానాన్ని దానమిస్తో
హోటేళ్ళలో దాసీ శయ్యా
దానాల్ని ఆచరిస్తో
విచ్చేసారు ముష్కరులు
పీపుల్ కమ్ టు సీ పీపుల్
మేధ్య యజ్ఞాలు రెండూ

బాత్రూంలో కంటికి కనపడవు
ఒకళ్ళ నొకళ్ళు
స్నానించేప్పుడు తప్ప.

అంతా భావన
మనసు ఏదో భావన జీలకర్ర తిన్నట్టు
త్రికరణశుద్ధిగా చేసిన పాపాలన్నీ
నశిస్తాయని ఇక ఏ
మనో వాక్శరీర రోగాలు అంటుకోవని
ఆత్మచుట్టూ మూగిన ఈగలమీద
డి. డి. టి. చల్లినట్టు
అంతా భావన.

ఎవడు చెయ్యొచ్చాడిపుడు
అశ్వమేధ యాగం?
నర్మదా తీరంలో తపస్సు?
కురుక్షేత్రంలో అజాది గజాది దానాలు?
ఎవడికెక్కావాలి కాశీలో మరణం
అన్నపూర్ణ లేకుండ?

అపరాహ్న స్నానమే గొప్పదని
అర్ధరాత్రి శరీరాన్ని ఉతికేసి
తెల్లారు జాందాక ఉపోషం ఉండి
ఉషోదయాన్నే ముండనం చేయించుకొని
అందర్వేర్లని ఇస్త్రీ చేయించుకొని
తెల్లా తెలారి
అర్ఘ్య ప్రదానానికి
ప్రత్యావాయానికి
ఎవడి పిండాకూడు వాడికి
పరుగో పరుగు.

నీ వాళ్ళకి
అంత్యకర్మ లోపిస్తే
అసస్మారక లోకంలోకి వెళ్తూ వస్తూంటే
క్షయని కొంచెం కొంచెం ఉమ్మితూంటే
మదర్ తెరిస్సాకూడ నాకేంలెమ్మని వెళిపోతే

ఆ దారా పుత్రాదులు లేనివాళ్ళకు
వికలాంగులకు కర్మభ్రష్టులకు
చెయ్యి కొంచెం అన్న శ్రాద్ధం
బతికి ఉన్నవాళ్ళకి.

సోడియం వేపర్ దీపాల క్రీనీడల్లో
రబ్బరు బూరల్ని సీటి బంతుల్ని
వక్షోజాలా పైకీ కిందకీ కొడ్తూ
రౌడీ వెధవలు తిరుగుతూంటారు
రక్షక భటులు చోద్యం చూస్తూంటారు.

జల ప్రవాహ జన ప్రవాహాల్లో
ఎంత మురికి దొడ్లు చాలవు
అందాకా పాపాన్నించి పాపానికి
కోరికల కోరకాల్లోకి
పిండ దానంచేసి ముద్ద దోపిడీలోకి
ఉంకో పుష్కరం దాక
ప్రశ్నలేక పేచీలేక పూచీలేక
సాగిపోదాం.
వచ్చే ఏడాదేనది?

— మోహన్ ప్రసాద్

---

చెబితే సర్లె అని తినెయ్యటం పరిపాటి. కాని, ఈసారి అలా ఊరుకోలేదు ఆఫీసరు పొట్లం విప్పిచూసి 'మచ్చులు' ముఖాన్ని విసిరి కొట్టి మండిపడ్డాడు. రెండవ నౌకర్ని పిలిచి పకోడీలు పట్రా అని ఆజ్ఞాపించాడు. మరో రూపాయి పర్సులోంచి తీసి అతనికి ఇస్తూ. అతను ఎక్కడ నుంచి తెచ్చాడో పకోడీలు అరగంట తర్వాత తెచ్చాడు

మరోనాలుగు తిట్లు తిన్నాడు మచ్చులు. తోటి నౌకరుని అడిగాడు ఎక్కడ నుంచి తెచ్చావని! సింగు ఇంటికి వెళ్ళి కొని తెచ్చాను. దుకాణం మూసేశాడు గదా! అన్నాడు అతను. సల్లపువాళ్ళు తెలివైన వాళ్ళు అనుకున్నాడు మచ్చులు, తాను అలా చెయ్యలేకపోయాడే అని నొచ్చుకుంటూ.

రెండవ తప్పు-ఓ ఇంటామె నువ్వు వండ కూడదటోయ్ అనటం పౌరుష మనిపించి ఇంకెవర్నీ అడగ కూడదు తానే ఆఫీసరుకి కూర వండాలనుకుని. వంట చేసి అతనిచేత చివాట్లు తిన్నాడు.

మూడవ—తప్పు. రాత్రి తొమ్మిది గంటలు దాటాక ఆఫీసరు చుట్టలు తెమ్మని మచ్చుల్ని పంపించాడు. బజారులో తిన్నగా నడిచి నాలుగురోడ్ల జంక్షను వరకూ వెళ్ళి చుట్టలకొట్లు కట్టేసి ఉండటం వలన కిళ్ళీల దుకాణంలో చిన్న చుట్టలు కొని తెచ్చాడు. తనను తిట్టి ఇంకో నౌకర్ని బజారుకు పంపించాడు ఆఫీసరు. అతను కొట్టు తెరిపించి చుట్టలు తెచ్చాడు.

తనవైపు ఆఫీసరు ఎందుకు చురచురా చూస్తాడో, ఏదో నెపం పెట్టి కసిగా ఎందుకు తిడుతున్నాడో మచ్చులుకి అర్థం కాలేదు. కారణం అతను ఎప్పుడూ తెలుసుకోలేదేమో!

మొదట ఆఫీసరు మచ్చుల్ని అభిమానంగానే చూసేవాడు. అతనికి తెల్లవారక ముందే ఐదుగంటలకు కాఫీ తాగటం

అలవాటు. యజమానికి రోజూ శ్రద్ధగా ఐదు గంటలయ్యేసరికి స్ట్రాంగ్ కాఫీ కలిపి ఇచ్చేవాడు మచ్చులు. నువ్వూతాగవా! తాగు ఓ కప్పు అనేవాడు ఆఫీసరు. సంతోషంగా ఆ స్ట్రాంగ్ కాఫీ తాగుతూ తాను అదృష్ట వంతుడ్ని అనుకునేవాడు మచ్చులు.

మధ్యాహ్నం అతను తినగా మిగిలిన అన్నం తనూ,తనతో పాటే ఉండే ఇంకో నౌకరు రాజులూ పంచుకు తినేవారు. ఇల్లు మచ్చులే చూసేవాడు

అయితే అతని కార్యక్రమంలోమార్పు ఎప్పుడు ఎలా వచ్చిందంటే—ఆఫీసరు గారికి ఆగ్రహం వచ్చిన తర్వాతే. సడన్‌గా "మచ్చులు! రాత్రివేళ పడుకోవ టానికి రానక్కరలేదు. ఉదయంరా. రాజులు పడుకుంటాడు రాత్రివేళ" అన్నాడు ఆఫీ సరు. చిత్తం అన్నాడు మచ్చులు.మర్నాడు లేదు మూడవరోజు రివర్షను ఆర్డరు వచ్చింది మచ్చులుకి- అంటే బంట్రోతు ఉద్యోగం నుంచి సేవక్ ఉద్యోగానికి ఏదో తమ ఉద్యోగుల్లో ఎవరిపోస్టో పోం ఉంటుంది. తనకూ రివర్షనయింది. అను కున్నాడు మచ్చులు. అంతటితో కసి తీరని ఆఫీసరు తప్పులు వెతికి మచ్చుల్ని బూతులు తిడతాడు.

అసలు అతని ఆగ్రహానికి కారణం ;

* * *

ఆవ్వాళ ఉదయం నుంచీ ఆఫీసరుగారు సంతోషంగా ఉండటం గమనించాడు మచ్చులు. కాని ఎందుకో అతనికే తెలి యదు. సాయంత్రం బంగాళా దుంపలు కొని అన్నం వండ మన్నాడు మచ్చుల్ని తర్వాత కొన్ని ఇళ్లు చెప్పి వారిచ్చే వంట కాలు తెమ్మన్నాడు. అలానే చేశాడు మచ్చులు. రాత్రి తొమ్మిది గంటలు దాటింది. ఒక నడివయస్సు స్త్రీతో కలసి భోజనానికి వచ్చాడు ఆఫీసరు. ఆమె ఇంట్లోకి రాగానే సెంటు వాసన గుప్పున కొట్టింది.ఆఫీసరుమాట్లాడుతూంటే బ్రాండీ చుట్ట. రెండూ కలిసిన వాసన గుప్పు గుప్పున వస్తూంది. ఇద్దరికీ వడ్డన చేశాడు మచ్చులు. ఆమె భోజనం చేసివెళ్ళిపోతుం దనుకున్నాడు మచ్చులు. ఆఫీసరు ఆడ వాళ్ళను చూస్తే కళ్ళప్పగించి ఉండిపో వటం,తడబడటం, వాళ్ళకు అతిగా మర్యా దలు చెయ్యటం, తెలుసు మచ్చులుకి. అతను ఆడ ఉద్యోగుల్ని ప్రత్యేకంగా చూస్తాడనీ తెలుసు. కాని, ఆమె, ఆ రాత్రి అతని గదిలో నిద్రచేసి తెల్లవారు ఝామున వెళ్ళిపోయింది.

ఆ మాట పొరపాటున దాచుకోలేక రాజులుకి చెప్పాడు. రాత్రి ఒకామె అయ్యగారి గదిలో నిద్ర చేసింది అని. వాడు కిచకిచ నవ్వాడు ఆ వార్త అలా అలా ఆఫీసు స్టాఫందరికీ తెలిసింది. అతని వైపు ఆదోలా చూడటం మొదలు పెట్టారు.

చివరికి గుమస్తా రామలింగం చెప్పాడు ఓరోజు ఆఫీసరుకి. సార్, మచ్చులు చెప్పాడట రాజులుకి. మీరు ఒకామెను తెచ్చుకు ఓ రాత్రి గడిపారని. వాణ్ణి కాస్త కనిపెట్టండని-గొప్పగా. అది తెలి సిన దగ్గరనుంచీ ఆఫీసరు అగ్గయిపోతు న్నాడు మచ్చులు మీద.

"మచ్చులూ"-పులి గాండ్రింపులా విని పించి అదరిపడి ఆలోచనల్ని వెనక్కి నెట్టి లేచి నిల్చున్నాడు దానిమ్మ చెట్టు క్రింద కూర్చున్న మచ్చులు.

"సార్"చేతులు కట్టుకొని నిల్చున్నాడు ఆఫీసరు ముందు.

"స్ట్రాంగ్‌కాఫీ నాలుగుకప్పులు కలుపు" ఆర్డరు జారీ చేశాడు ఆఫీసరు. ఇంట్లోపాలు లేవు. ఆఫీసరు ఎదురుగా కాఫీల కోసం కూర్చున్నది ఆడవాళ్ళు-వయసున్నవాళ్ళు. వాళ్ళవైపు చూస్తూ తబ్బిబ్బయిపోతు న్నాడు ఆఫీసరు. పాలులేవు సార్ అంటే మరొక తప్పు. తను బీడీల కోసం ఉంచు కున్న జేబులో రూపాయి పెట్టి బజారులో పాలు కొనితెచ్చి కాఫీ కలిపాడు.

అతను కాఫీ కలిపి తేవటానికి ఇరవై నిమిషాలు పట్టింది. "ఇంతాలస్యం వెధవ వళ్ళు పొగరు." పళ్ళు కొరికాడు ఆఫీసరు.

కిమ్మనలేదు మచ్చులు.

కాఫీతాగిఇదరూ వెళ్ళిపోయారు. ఒకామె మాత్రం ఆఫీసరుతో నవ్వుతూ మాట్లా డుతూ, తన ఉద్యోగ విషయాలు, టియ్యే బిల్లులు, ఎరియర్సు ఏవేవో గలగలా చెప్పేస్తూంది.

పావుగంట తర్వాత, పక్కగది ఊడు స్తున్న మచ్చులుకి ఆఫీసు గదిలోంచి విన్పి స్తున్న మాటలు "ఇవాళ్టికి ఉండి రేపు వెళ్ళండి."-ఆఫీసరుఅభ్యర్థన."లేదు మరో సారి తప్పక మీ ఆతిధ్యం స్వీకరిస్తాను" అంటూంది ఆమె.

ఆఫీసరు-"రాజులూ!"అనిపిల్చి "వెళ్ళ కొద్దురు ఒక్క క్షణం, ఒక్క మినిట్ ఆగండి" బతిమిలాడేదోరణిలో అన్నాడు.

"సరే." అని నిటూర్పు.

రాజులు వెళ్ళాడు అతని గదిలోకి.

ఐదు రూపాయల కాయితం ఇచ్చి "అరటి పళ్ళు కిళ్ళీలు తెచ్చి అర్జంటుగా ఆ వెధవ తొందరగా రేడు" అన్నాడు ఆఫీసరు.

పది నిమిషాలో రెండు పెడల అరటి పళ్ళు, నాలుగు కిళ్ళీలతో తిరిగి వచ్చాడు రాజులు.

అవి అందుకుని ఆమె వడిలో పెట్టాడు ఆఫీసరు.


ఆమె తెల ... ... ... చూసింది

అతనేదో ... ... ... ఉన్నట్టున్నాడు. ఆమె అరటి పళ్ళు,కిళ్ళీలు


PHILIPS

# ఫిలిప్స్

వేలియంట్



విప్లవాత్మకి మనోహరత్వం పొందు పరుచబడిన 4 బ్యాండ ట్రాన్సిస్టర్!
ట్యూనింగ్, ఫైన ట్యూనింగ్‌కు రోలరు నాబ్స్, స్లైడ్ కంట్రోల్సు గలది, 4 స్టాండర్డ్ బ్యాటరీలతో పొదుపుగా పని చేయును.

**ధర : Rs. 615/-**

(పన్నులు అదనము)

* 31-11-80 లోపల కొన్నవారికి లోపల బిగించే ఫిలిప్స్ మెయిన్స్ ఎడాప్టరు ఉచితముగా బిగించి ఇవ్వ బడును.


# మోడరన్ రేడియో అండ్ ఎలక్ట్రికల్స్

మారుతీ సినిమా దగ్గర,
కాన్వెంట్ వీధి,
విజయవాడ-1.

Phone No **74118**

రిపేరింగ్ మా ప్రత్యేకత

PAPUS




సంచిలో పడేసుకుంది ఎందుకో ఆమె ముఖం ఎర్రగా కందింది

రాజులు నవ్వాపుకుంటూ అవతలికి వెళ్ళిపోవటం ఆఫీసరు గమనించనే లేదు. వాడు మచ్చుల్ని పిలిచాడు మందారచెట్టు చాటుకు.

గుసగుసగా వాడి చెవిలో నోటికి చెయ్యి అడ్డం పెట్టుకు చెప్పాడు. ఓ ఆడమనిషి వళ్ళో మన ఆఫీసరు రెండు పెడల అరటి పళ్ళు. నాలుగు కిళ్ళీలు పెటాడని. అంత మనసు చెడిపోయిన మచ్చులుకే నవ్వొచ్చింది. వాడూ నవ్వాడు పగలబడి.

* * *

సాయంత్రం ఇంటికి వస్తూనే భార్యను చెడామడా తిట్టేశాడు మచ్చులు. "నువ్వు పండుగనాడు దేవుడికి తప్పుచేశావు. నన్ను ఆఫీసరు తిట్టాడు" అని వారి ఒరియా భాషలో. ఆమె ముఖం చిన్నబుచ్చుకుంది. అనాళ ఎలానూ తిట్టాడు మళ్ళీ దాని గురించి తిడుతున్నాడు అనుకుని.

పండగ రోజు ఆమె ఆరోగ్యం అంతగా బాగోలేదు. అయినా విధిగా పండగ చెయ్యాలికనుక ఇల్లూవాకిలీ అలికి ముగ్గులు పెట్టింది. స్నానం చేసి ఉతికి ఆరవేసిన చీర కట్టి కొండవాగుకి వెళ్ళి నీళ్ళు తెచ్చింది. గూనకుదురు (వాళ్ళ దేవుడు) దగ్గర చిన్న పిడతల్లాంటి కుండల్లో నీళ్ళు పోసింది. చింత పిందెలు, గుమ్మడి ఆకులూ, బెల్లం తేగ దుంపలు, బియ్యం కలిపి వండింది. పువ్వులు, పళ్ళు, కొబ్బరి కాయ తెచ్చాడు మచ్చులు. చీకటి ఇంట్లో గూనకుదురు దగ్గర పూజ చేసి అందర్నీ లోపలికి పిలిచింది మచ్చులు భార్య తులసి.

లోపలికి వెళ్ళిన మచ్చులు "దొప్పలు ఏవీ!" అడిగాడు.

"మరిచిపోయాను" భయపడి పోయింది తులసి. ఆఫీసరు దగ్గర మచ్చులు కెంత భయమో అతని భార్యకు అతని దగ్గర అంత భయం.

'తప్పుచేశావు దేవుడికి' అని ఆమెను తిట్టాడు. అప్పుడు అడ్డాకుల దొప్పలు కుట్టి ఒకదానిలో ఆవుపాలు, ఇంకో దానిలో బెల్లపునీళ్ళు, మరోదానిలో గంధపు నీళ్ళుపోసి దేముడిముందు ఉంచి, తప్పుకి చెంపలువేసుకు దణ్ణంపెట్టారు మచ్చులు, అతని భార్య.

తర్వాత ఆ కుటుంబ సభ్యులంతా ఆ చీకటి ఇంట్లో కూర్చున్నారు. అన్నీ కలిపి వండిన భోనం పంచుకుతిన్నారు. తర్వాత భోజనాలు చేశారు.

ఆ తర్వాత ఇరుగు పొరుగుల్ని పిలిచి భోజనంపెటారు. ఆ రాత్రి మచ్చులుకి ఆఫీసరు తిట్టినటు కల వచ్చింది.

ఉదయం లేచి మళ్ళీ భార్యను మందలించాడు "ఇలాటితప్పులు ఎప్పుడూ చెయ్యక" అని తన కల విషయం తలుచుకుంటూ దిగులుగానె వున్నాడు రెండు రోజులనుంచీ.

"ఏదో అయిపోయింది. ఆరోజు దాని వంట్లో బాగోలేదు మళ్ళీ ఇప్పుడెందుకు తిడతావ్." అని అతని తల్లి అతన్ని మందలించింది.

గడపలో ఆమె పక్కన చతికిలబడి కూర్చుని. ఆఫీసరు తనను తిడుతూన్న సంగతి చెప్పాడు ఆమెతో.

"ఆడికి వల్లు పొగరు. పోనీ ఏం సేస్తాం. వల్లకో" అంది ఆమె.

* * *

నెల రోజులు గడిచాయి. సాధారణంగా సాధ్యమైనంత మట్టుకు ఆఫీసరు ఎదుట పడటం మానేశాడు మచ్చులు. నీళ్ళు తేవడటం, అన్నం వడ్డించటం. పక్క పరవటం లాటి పనులు రాజులు చేస్తున్నాడు.

ఆడిట్ ఆఫీసర్లు వచ్చారు. వాళ్ళు ఉన్నంతకాలం మచ్చులు ఆఫీసరుకి అన్నం ఒక్కటే వండుతాడు. వాళ్ళతో పాటు కూరలు. పిండివంటలూ ఆఫీసరుకు సప్లయి అవుతాయి. వాళ్ళే కాదు ఏ ఆఫీసరు వచ్చినా, వారికి వండించిన వాటిలో అయ్యగారికి వాటా ఉంటుంది.

వారం రోజుల తర్వాత మామూళ్ళు వసూలు చేసి మనుషుల్ని పిప్పిచేసి, రసం పిండి వాళ్ళు వెళ్ళిపోయారు.

అయ్యగారు ఊరుకెళ్ళి అమ్మగారిని తీసుకువచ్చారు. అమ్మగారున్న నాళ్ళలో జులూ అయ్యగారు తాగలేదు. సహబుద్ధిగా తలొంచుకుని ఆడవాళ్ళవైపు కన్నెత్తి చూడకుండా ప్రవర్తించారు.

అయ్యగారు ఎప్పుడూ ఇలానే ఉంటే ఎంత బావుణు అనుకున్న మచ్చులు- అమ్మగారితో అన్నాడు "అమ్మ మీరిక్కడికి వచ్చెయ్యండమ్మా!" అని

దాని కామె నవ్వేసి ఆమె సాధక బాధకాలు, పిల్లల చదువులూ అవీ ఏకరువు పెట్టి "నేను రావటానికి కుదరదోయ్" అంది.

ఆమెను చూసి జాలిపడ్డాడు మచ్చులు. ఆమె బాధ్యతలకు బందీ అయిపోయింది. ఇతను పురి విప్పి ఆడుతున్నాడు. అందిన ప్రతి సుఖం అనుభవిస్తున్నాడు ఆఫీసరుకు లేని వ్యసనం లేదు అనుకుని.

ఆ రోజు తొలిసారిగా మ్రొక్కాడు 'గూనకుదురు'కి. "నీకు అపరాధం చేశామని తప్పు చేశామని ఆఫీసరు చేత తిట్టిస్తున్నావు- మా ఆఫీసరుకు బుద్ధి చెప్పు నీకు ఆరు కొబ్బరికాయలు కొడతా"నని.

మర్నాడు ఆఫీసరు వళ్ళునెప్పులూ. జ్వరం అని పడుకున్నాడు. తమ దేవుడు తనమాట విన్నాడనుకున్నాడు మచ్చులు.

అతని సేవ రాజులే చేశాడు.

"తండ్రీ ఇలా కాదు. నన్ను ఆఫీసరు తిట్టినట్టు ఆఫీసర్ని ఎవరన్నా తిట్టాల అప్పుడు నా కడుపుసిండాల"అని మొక్కాడు మచ్చులు కసిగా.

అతనలా ప్రతిరోజూ మొక్కి మరీ డ్యూటీకి వస్తున్నాడు.

డిస్ట్రిక్ట్ ఆఫీసరు, జిల్లా కలక్టరు ఎవరెవరో ఆఫీసర్లు వచ్చారు ఉదయం. వరసగా కార్లు, జీపులూ వచ్చి ఆగాయి ఆఫీసు ముందు.

స్టాఫంతా హడావుడిగా తిరుగుతున్నారు. ఓ ఇంట్లో కోళ్ళ పీకలు తెగిపోతున్నాయ్. కొబ్బరి కాయలు వగిలిపోతున్నాయ్. గాడి పొయ్యి మండిపోతూంది గంగాళంలో పులావు మసాలా వాసన కక్కుతూ ఉడికిపోతూంది. నౌకర్ల నోటంట నీరు కారుతూంది. అందరూ తినగా తమకు కాసంతన్నా మిగలదా! అనిపిస్తూంది వాళ్ళకు.

వంట చెయ్యటంలో పాపం వాళ్ళ ఒళ్ళు హూనమైపోతూంది. అందులో మచ్చులూ ఉన్నాడు.

"ఇంత డబ్బు ఖర్చు అంతా మన ఆఫీసరే భరిస్తాడంటరా?" అడిగాడు మచ్చులు అమాయకంగా రాజయ్యని. రాజయ్య వల్లపువాడు. వాడికన్నీ తెలుసునని మిగతా వాళ్ళ అభిప్రాయం.

అక్కడ ఆఫీసర్లు ఎవరూ లేని కారణంగా, నిర్భయంగా అన్నాడు రాజయ్య. "వాడి బొంద. పండ్నుఉంటాయి తర్వాత తలకింతా అని వేసుకుంటారు. అందులో మింగేస్తాడు లెండెస్ మన ఆఫీసరు. లంజ కొడుకు అందర్నీ తిడతాడు" అని.

"ఇతను మంచోడే. మనకి వడ్డించడు. ఎలిపోయినోడు ప్రతి నెలా మన జీతాల్లో రెండు మూడు కోసేసేవోడు." మరొకడన్నాడు పులావు కలుపుతూ.

"మసి చూద్దారేటి?" నెమ్మదిగా అడిగాడు రాజులు.

"ఇంకా ఉడకనేదు ఎవరన్నా సూత్తె పులుసులోకి దుమ్మెలుండవు" నవ్వాడు బొజ్జయ్య.

"ఎవరూ సూడ్రు అంగరూ మీటింగులో ఉన్నారు" అన్నాడు మరొకడు

"ఆ ఇంట్లోఉండె ఆఫీసరూ కుటుంబం తెచ్చుకోలేదు. అతను మీటింగుకి పోయాడు. ఆఫీసర్లంతా కూచుని ఉన్నారు. ఒక్కొక్కరే ఉపన్యాసాలు దంచేస్తున్నారు"

వీధి తలుపు గడియపెట్టివచ్చి తలో కాస్త పులావు ఉడికీ ఉడకనిది ఆకుల్లోనే వేసుకుని ఆబగా కతికేశారు నౌకర్లు.

"సేమ్యా పాయసం ...." గుర్తుచేశాడు రాజయ్య.

"గాజుగాసులు తీశాడు రాజులు కొంతమంది నౌకర్లు ఆఫీసుదగ్గర ఎమన్నా అవ

~~~~~~~~~~~~~~~~~~~~~~~~

ప్రేమ భావం హృదయంలో ఉన్న వారికి పెద్దతనమంటూ రాదు వారి జీవితమెప్పుడూ తొలకరి చినుకులా పరిమళిస్తూనే ఉంటుంది.

— ఆర్థర్‌లింగ్

\* \* \*

మనుషుల మనసులలో, జ్ఞాపకాలలో నిలిచిపోయే వారికి ఏ జ్ఞాపక మందిరాలు అవసరంలేదు. ఆ స్థితికి రాలేనివారే వాటి కోసం తాపత్రయపడతారు.

— హాజ్‌లిట్

~~~~~~~~~~~~~~~~~~~~~~~~

సరాలుంటాయని వెళ్ళిపోగా, మిగిలిన ఐదుగురూ పాయసం సేవించారు.

"ఎలి.... గుమస్తా గుర్నాధం గిన్నె చూసి ఏడ్చడు?" అన్నాడు బొజ్జయ్య భయంగా.

"ఎత్తికి నీళ్ళోసి కలిపెయ్" అన్నాడు రాజయ్య.

ఆ ఎంగిలి గ్లాసు అండా నీళ్ళలో గభరాగా ముంచేసి ఐదు గాసులు నీళ్ళు సేమ్యా పాయసం గిన్నెలోపోసి కలిపి మళ్ళీ వి స్తరాకు మూశాడు బొజ్జయ్య.

"ఇయ్యాళ ఆఫీసర్లందరికి బొజ్జయ్య ప్రసాదం' అన్నాడు రాజయ్య నవ్వుతూ

"ఏటి?" తెల్లబోయిచూశాడుబొజ్జయ్య.

"నువ్వు తాగిన గ్లాసుముంచి నీళ్ళోశావు కదయ్యా పాయసంలో అని. మా పిన్నమ్మ వైజాగ్‌లో ఉంది అది మద్దాన్నపు గట్ల ఎప్పుడూ వంటసేసుకోదు. సిండియాకి టౌనునుండి కేరేజీలు పట్టుకెలది. ఆటిలో తలోముద తీసుకుతింటె కడుపు నిండిపోద్ది దానికి." అని పకపకా నవ్వాడు రాజయ్య.

అందరూ నవ్వారుకాని బొజ్జయ్య నవ్వలేదు వాడికామాటసరిగ్గా అర్థంకాక.

"నా పనేమన్నా ఉన్నాదేటి?మీటింగేటో సూసి వస్తాను."అడిగాడు మచ్చులు మిగతా వాళ్ళని

"లేదు. ఎళ్ళతే వచ్చేఅప్పుడు కావిడి నీళ్ళు పట్రా" అన్నాడు రాజులు.

కావిడి భుజాన వేసుకుని ఆఫీసు వైపు నడిచాడు మచ్చులు.

కావిడి నూతి దగర వదిలి ఆఫీసు వెపు మీటింగ్ జరుగుతూన్న హాలు వెపు నడిచాడు. లోపల ఏం జరుగుతుందో చూడాలని అతనికి కుతూహలంగా ఉంది. ఓ కిటికీ వారగా పొంచి నిలుచుని లోపలికి తొంగి చూసి చెవులు పెట్టాడు.

అతను చాలా సంతోషిస్తున్నాడు. అతని కెందుకో ఆనందంగా ఉంది గూనకుదురు మీద మనస్సులో నమ్మకం, భక్తీ పెరిగిపోతున్నాయి.

అతని ఆఫీసరు చేతులు కట్టుకుని తల వంచుకుని తను అతని ఎదర నిల్చున్నట్లు. పెద్ద ఆఫీసరుగారి ముందు నిల్చున్నాడు. అతను తిడుతున్నాడు — గాడిద. పంది. రాస్కెల్. ఇంకా ఇంగ్లీషులో తిట్టేతిట్లు మచ్చులుకి అర్థంకావు కనులెర్రజేసి తన ఆఫీసరుపై నిప్పుల వర్షం కురిపిస్తూ పెద్ద గొంతుతో తిడుతున్నాడు. ఆ హాలో ఆ ఊర్లోని ఆఫీసర్లేకాక ఇంకా చాలా ఊర్లనుంచి వచ్చిన ఆఫీసరూ ఉన్నారు. అందరిమధ్యా తన ఆఫీసరు తిట్లు తింటున్నాడు. తన ఉసురు ఊరికే పోతుందా? తన దేవుడిలో సత్యముంది. అనుకుని గుండెల నిండా హాయిగా గాలి పీల్చుకున్న మచ్చులు ఆఫీసరు తననెక్కడ గమనిస్తాడో అనే భయంతో శబ్దం కాకుండా నూతివైపు నడిచాడు. అతనికి లోతున ఉన్న నీళ్ళు పెద్ద బకెట్‌తో లాగటం కష్టమనిపించలేదు

కావిడ భుజాన వేసుకుని ఉత్సాహంగా వంటలు చేస్తూన్న ఇంటివెపు నడిచాడు.

మిటింగ్‌లో జరుగుతున్న విషయం అప్పుడున్న వాళ్ళకి చెప్పాడు నెమ్మదిగా. తేలిగ్గా నవ్వేసి "నాకు తెల్సు ఆ ఆఫీసరు ఎప్పుడూ అలానే తిడుతుంటాడే"అన్నాడు రాజయ్య.

"మన ఆఫీసరు మంచోడు" అన్నాడు రాజులు.

"ఇతను తిడతన్నాడుగాని ఎలిపోయినోడు తన్నీవోడు" అన్నాడు మరొకడు.

ఆ, తన్నేవాడిదగ్గర మచ్చులు పనిచెయ్యలేదుకనుక అతనికితెలియదు 'తన్నీవోడా?' అన్నాడు ఆశ్చర్యంగా.

'మరేటి?' అన్నాడతను.

అన్వాళ ఆఫీసరు వంట బాగోలేదు అని భోజనం చెయ్యలేదు. వళ్ళుకాదు మనసు బాగోలేదయి ఉంటుంది అనుకున్నాడు మచ్చులు.

మిగిలిన వంట తలోకాస్తా తినేశారు నౌకర్లు, డిన్నరయిపోయాక.

రాత్రి ఇంటికి వెళ్ళేముందు ఆరు కొబ్బరికాయలుకొని తెచ్చుకున్నాడు మచ్చులు.

మర్నాటి ఉదయం కొండ వాగులో స్నానం చేసి, గూనుకుదురుకి అతను కొబ్బరి కాయలు కొటి మొక్కు తీర్చుకున్నాడు 'మచ్చులు'.